అందరికి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

కమలాపురం : ప్రజలందరికీ మంచి ఆరోగ్యం అందించాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక జడ్పీ గరల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ తదితర శాఖల స్టాల్‌లను పరిశీలించి మాట్లాడారు. జగనన్న మీ కోసమే ఇవన్నీ చేయిస్తున్నాడని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం పేద ప్రజలందరికి స్పెషలిస్ట్ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారన్నారు. రెండు వారాల పాటు ఇంటింటికి తిరిగి రోగులను గుర్తించి వారిని శిబిరాలకు చేర్పించి రూ.1200 విలువ జేసే బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారన్నారు. అన్ని విభాగాల డాక్టర్లను ఒక చోటికి చేర్చి గ్రామంలోనే స్పెషలిస్ట్ వైద్య సేవలు అందించడం దేశంలో ఎక్కడా లేదన్నారు. గతంలో కూడా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారన్నారు. నాడు–నేడు ద్వారా వైద్య శాఖలో అనేక సౌకర్యాలు కల్పించి 58 వేలకు పైగా వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేసిన ఘనత కూడా జగనన్న దేనన్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్నాయని, ఇపుడు జగనన్న మరో 17 కళాశాలలు తీసుకు వచ్చాడన్నారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం అందించాలన్నదే సీఎం లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో నగర కమిషన్ రాజశేఖర్, ఏడీఏ నరసింహారెడ్డి, స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలోని గొందిపల్లె గ్రామ పంచాయతీలోని బాలయ్యగారిపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఉమామహేశ్వర్‌రావులు పరిశీలించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మారు మూల గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వైద్య సేవల కోసం ఇబ్బందులు పడకూడదని అందరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, బాబుల్‌రెడ్డి, తహశీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, వైద్యుడు వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



కమలాపురంలో వైద్యులు అందిస్తున్న సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని ఎస్.పాలగిరి సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచు విజయ్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ వీరయ్యయాదవ్‌లు ప్రారంభించి మాట్లాడారు. ఓబుల్‌రెడ్డిపల్లె, నేలతిమ్మాయపల్లె, గోనుమాకులపల్లె గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సఖ్యలో తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయలక్ష్మి పౌష్టికాహారానికి సంబంధించిన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. మండల వైద్యాధికారులు చంద్రశేఖర్‌రెడ్డి, మహమ్మద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని దుగ్గాయపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని వెంకటాపురం వీవర్స్ కాలనీలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి పరిశీలించి మాట్లాడారు. అనంతరం వైద్య నిపుణులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉబేదుల్లా, హేమంత్, ప్రసన్న లక్ష్మిల ఆధ్వర్యంలో 168 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందచేశారు. నలుగురిని ఉన్నత స్థాయి వైద్య సేవలకై రెఫర్ చేశారు. అనంతరం వీరారెడ్డి చేతుల మీదుగా కంటి అద్దాలను, మందులను, ఆయుష్మాన్ భవ ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. నోడల్ ఆఫీసర్ వెంకట చంద్రారెడ్డి వైద్య శిబిరాన్ని సందర్శించారు. సర్పంచ్ పెద్దక్క, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్‌రావు, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



జమ్మలమడుగులో వైద్య పరీక్షలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అంకాలమ్మగూడూరులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ వైద్యశిబిరాన్ని పులివెందుల ఆర్డీఓ వెంకటేశ్వర్లు పరిశీలించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంతకుమారి వైద్యశిబిరం వద్ద వైఎస్సార్ సంపూర్ణ పోషణ స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు పోషణపై అవగాహన కల్పించారు. ఈ వైద్యశిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తి, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, బాబురెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని నల్లచెరువుపల్లెలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, ఎంపీపీ చల్లాగంగాదేవి, జడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిలు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని వారికి కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం వారు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను రోగులకు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వైద్యులు శ్రవణ్, చందన, శరణ్య, సాయిలిఖితలు 280 మందికి వైద్య చికిత్సలు చేసి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని కుప్పం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి పరిశీలించి మాట్లాడారు. పేదోడికి ఇంటి వద్దనే పరీక్షలు నిర్వహించి చిన్న ఆస్పత్రి నుంచి పెద్ద ఆస్పత్రి వరకు ఉచిత వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రాజసింహనరేంద్ర, ఎంపీడీవో శివారెడ్డి, సర్పంచ్ గంగయ్య, వైద్యులు శివప్రసాద్, వైద్యసిబ్బంది పార్టీ నేతలు దేవ తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..



సింహాద్రిపురం : వైద్యపరీక్షలు చేయించుకుంటున్న పులివెందుల ఆర్డీఓ వెంకటేశ్వర్లు

జమ్మలమడుగు : వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు చేసి వారికి మంచి వైద్యం అందించాలనేలక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని కన్నెలూరు ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మతో కలిసి ఆయన ప్రారంభించి స్వయంగా రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా మంచి చేసేవారిని గుర్తించి వారికి అండగా నిలవాలన్నారు. అలాగే వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యం సేవలను డిగితెలుసుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు పోరెడ్డి రామలక్షుమ్మ, సింగరయ్య, మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, పోచిరెడ్డి, వేణు, మార్సల్‌శ్రీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : మండలంలోని హనుమనుగుత్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ రహమత్తుల్లాలు పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యాధికారి డాక్టరు జ్యోత్స్న, ఎంఈఓ వేంకటేశ్వర్లు, ఇతర శాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పెండ్లిమర్రి : బాలయ్యగారిపల్లెలో మెడికల్ క్యాప్‌ను పరిశీలిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్,అడిషనల్ డీఎంహెచ్‌ఓ



వల్లూరు : మందుల కిట్లను పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి



వేముల : రోగులకు కిట్లను అందిస్తున్న మండల ఇన్‌చార్జి, ఎంపీపీ, జడ్పీటీసీలు



చక్రాయపే : కుప్పంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు, ప్రజాప్రతినిధులు



ఎర్రగుంట్ల : హనుమనుగుత్తిలో వైద్య సేవలను పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగేశ్వరరావు

ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పరిపాలన

పులివెందుల టౌన్ : జగనన్న ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తోందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం బయమ్మతోట సచివాలయ పరిధిలోని కచేరిరోడ్డు, ఆకులవారివీధి, రెడ్డివారివీధి, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని వెంటనే తెలియజేస్తే పరిష్కారమౌతాయన్నారు. ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి వారందరికి ఇళ్లు, ఫించన్లు మంజూరు చేయిస్తామన్నారు. అలాగే మెకానిక్ శేఖర్ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ ఇ.సి.గంగిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని వైఎస్ మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప, సీఐ రాజు, బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, అంకాలమ్మదేవస్థాన చైర్మన్ నాగేంద్రప్రసాద్, వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

రాష్ట్రస్థాయి పోటీలకు వి.కొత్తపల్లె విద్యార్థులు

వేముల : మండలంలోని వి.కొత్తపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయి బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సాఫ్ట్‌బాల్ అండర్–14 బాలికల విభాగంలో గంగాదేవి, వైష్ణవి, అనూషలు ఎంపిక కాగా, అండర్–14 బాలుర విభాగంలో రాజకుల్లాయప్ప, తిలక్‌లు ఎంపికయ్యారన్నారు. వీరు గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అలాగే బేస్‌బాల్ అండర్–14 బాలికల విభాగంలో ఉషా, అంజలి, రిషితలు ఎంపిక కాగా, అండర్–14 బాలుర విభాగంలో గంగా తిలక్ ఎంపికయ్యారు. వీరు నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అలాగే సాఫ్ట్‌బాల్ అండర్–17 బాలర విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు గురుప్రవీణ్ ఎంపికయ్యాడని, ప్రకాశం జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. హెచ్‌ఎం నరసింహరావు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

చీనీకాయల మార్కెట్ పరిశీలన

పులివెందుల రూరల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహిస్తున్న చీనీకాయల మార్కెట్‌ను మంగళవారం పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. కొన్ని రోజులుగా మార్కెట్‌యార్డులో మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన చీనీకాయలకు వేలంపాట నిర్వహిస్తున్నారు. వేలంపాట ద్వారా ఎటువంటి సూట్ లేకుండా చీనీకాయలు వేలంపాట నిర్వహించడంతో రైతులు తాము పండించిన కాయలను పులివెందుల చీనీమార్కెట్‌కు తరలించేందుకు ఆసక్తి చూపుతున్నారు. మంగళవారం ఒక్కరోజే సుమారు 150 టన్నుల చీనీకాయలు పులివెందుల చీనీ మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాడా ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని సూట్ లేకుండా చేశారన్నారు. దీంతో రైతులకు దళారుల బెడద తప్పిందన్నారు. చీనీ మార్కెట్‌లో స్థితిగతులు, రైతుల లావాదేవీల గురించి ఓఎస్‌డీ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, సెక్రటరీ రత్నరాజు, మార్కెట్‌యార్డు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌లో వేలంపాటను పర్యవేక్షిస్తున్న ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, చైర్మన్ చిన్నప్ప

అర్హతగల ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

జమ్మలమడుగు : 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదయ్యేవిధంగా చూడాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు కోరారు. మంగళవారం ఆర్డీఓ ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఎల్‌ఓలు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు కచ్చితంగా ఇంటింటికి వెళ్లి సర్వే చేసి ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన సమాచారం మేరకు తాము కూడ క్షేత్ర స్థాయిలో వెళ్లి మరణించిన వారిని, ఇతర ప్రాంతాలలో ఉన్న వారిని గుర్తించి తొలగిస్తామన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను విజయవంతం చేయండి

లింగాల : మండలంలోని బోనాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ సురేంద్రనాథ్ సిబ్బందికి పిలుపునిచ్చారు. మంగళవారం పాఠశాలలో సచివాలయ సిబ్బందికి, వైద్య సిబ్బందికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

చెన్నూరు : ఈనెల 5వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మండలంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంకటసుబ్బయ్య, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్‌లు కోరారు. మంగళవారం మండల పరిషత్ సభా భవనంలో ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. గుర్తించినవారిని వైద్య శిబిరాలకు తీసుకురావడమే కాకుండా వారికి సరైన వైద్య సేవలు అందేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముదిరెడ్డి దిలీప్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, వైద్యాధికారి బి.చెన్నారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణ, ఈవోపీఆర్‌డీ, సురేష్‌బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు కమలాపురానికి ఎమ్మెల్యే రాక

కమలాపురం : పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం కమలాపురం మున్సిపల్ కార్యాలయానికి భూమి పూజ చేసేందుకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి హాజరు కానున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

ఆదర్శ గ్రామ పంచాయతీకి కృషి చేద్దాం

చెన్నూరు : ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషిచేస్తే ఆదర్శగ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుదాం అని సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రామసుబ్బారెడ్డిలు అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. చెన్నూరు గ్రామపంచాయతీలో గతంలో 16 వేల జనాభా ఉండేదని ఇప్పుడు ప్రస్తుతం 18 వేలకు పెరిగిందన్నారు. 14,వ 15వ ఆర్థిక ఫైనాన్స్ నిధులే కాకుండా గ్రామపంచాయతీ శానిటేషన్ యాక్షన్ ప్లాన్ చేసి పంపడం ద్వారా గ్రామ పంచాయతీకి మరిన్ని నిధులు వస్తాయన్నారు. ఈఓపీఆర్‌డీ గంగసపల్లె సురేష్‌బాబు, ఏపీఎం, గంగాధర్, వీఆర్వో శ్రీనివాసులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నేడు కొలవలికి ఎమ్మెల్యే రాక

ముద్దనూరు : మండలంలోని కొలవలిలో నేడు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి పాల్గొంటారని మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యం

వీరపునాయునిపల్లె : రాష్టాభివృద్ధే తమ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వీఆర్ఎస్ డిగ్రీ కళాశాల ఆవరణలో జేసీఎస్ కన్వీనర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మండలస్థాయి అధికారులకు మరియు గ్రామాల్లోకి వెళ్లినప్పుడు ఆప్యాయంగా పలకరించి ఆదరించిన నాయకులకు, ప్రజలకు ఆయన దన్యవాదాలు తెలిపారు. గడప గడపలో ప్రజల నుంచి అందిన సమస్యలను చాలా వరకు పరిష్కరించామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులపై దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు దృష్టి పెట్టారన్నారు. అనంతరం ఎంపీటీసీలు, సర్పంచులు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తమ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి గురించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ బోర్డు మెంబరు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, గడ్డంవారిపల్లె సహకార సంఘం అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌రెడ్డి

విద్యార్థులను అభినందించడం హర్షణీయం

కమలాపురం : వర్కాస్ ఈ–బైక్ షోరూం యజమానులు వేమిరెడ్డి బ్రదర్స్ రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించడం హర్షణీయం అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. 2023 ఎస్ఎస్‌సీ పరీక్షల్లో మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు వర్కాస్ యాజమాన్యం బహుమతులు ప్రకటించారు. మండల టాపర్‌గా నిలిచిన జ్యోతీబాపూలే స్కూల్‌కు చెందిన దనుంజయ (565/600)కు రూ.38వేలు విలువ ఈ–సైకిల్, ద్వితీయ స్థానంలో నిలిచిన చిన్న చెప్పలి జడ్పీ హైస్కూల్ విద్యార్థి బాలాజీరెడ్డి(561) రూ.10వేలు నగదు, పెద్ద చెప్పలి జడ్పీ హైస్కూల్‌కు చెందిన జగదీశ్వర్‌రెడ్డి (558)కు రూ. 5వేలు నగదు బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్కాస్ యాజమాన్యం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బహుమతులు అందిస్తామని చెప్పడం హర్షణీయం అన్నారు. మిగిలిన విద్యార్థులు కూడా బహుమతులు పొందిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని పోటీ తత్వంతో చదవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 సుభాషిణి, హారికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, సాదిక్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌సీలో ప్రథమ స్థానంలో నిలిచిన ధనుంజయకు ఈ–సైకిల్ అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

నేటి నుంచి సబ్సిడీ విత్తనాలకు నమోదు చేసుకోండి

వల్లూరు : సబ్సిడీ బుడ్డ శనగ విత్తనాల పంపిణీ ప్రక్రియలో భాగంగా బుదవారం నుంచి నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి సాయిజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. వల్లూరు మండలానికి మొత్తం 2460 క్వింటాళ్ల జేజీ – 11 రకం శనగ విత్తనాలు మంజూరయ్యాయని తెలిపారు. వీటిని 40 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేస్తారన్నారు. క్వింటాల్ పూర్తి ధర రూ 8100 కాగా సబ్సిడీ రూ.3240 పోనూ రైతు వాటా రూ.4860 చెల్లించాల్సి వుంటుందన్నారు. ఒక ఎకరాకు 40 కిలోల విత్తనాలను అందచేస్తామన్నారు. అర ఎకరా వరకు ఒక 20 కిలోల బస్తా, ఒక ఎకరా వరకు రెండు 20 కిలోల బస్తాలు అందిస్తామన్నారు. ఒక్కో రైతుకు గరిష్టంగా 5 ఎకరాల వరకు 200 కిలోల విత్తనాలను అందచేస్తామని తెలిపారు. మండలంలోని బుడ్డ శనగ పంట సాగు చేసే రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నంబర్‌తో సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం రాయితీతో అందిస్తున్న బుడ్డశనగ విత్తన నమోదు ప్రక్రియను మంగళవారం అనిమెల రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం మండలానికి జె,జి11 రకం 3300 క్వింటాళ్లు మంజూరయ్యాని తెలిపారు.

క్వింటాల్‌కు ప్రభుత్వం ధర రూ.8110 కాగా 40 శాతం రూ.3240 రాయితీ పోను మిగతాది రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. విత్తనం అవసరమున్న రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబరుతో సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలన్నారు. గతంలో ఎకరాకు 25 కేజీల చొప్పున పంపిణీ చేసేవారని ప్రస్తుతం ఎకరాకు 40 కేజీలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రామాంజులు, రెడ్డెయ్య, రైతులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు అచ్చివెల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి మెడికల్ క్యాంపు ఏర్పాట్లను ఆరోగ్య సిబ్బందితో కలిసి ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పరిశీలించి మాట్లాడారు. మెడికల్ క్యాంపునకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచనలు, సలహాలు ఇచ్చారు.

దారి మళ్లింపు

సింహాద్రిపురం : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి బస్టాండు సర్కిల్‌లో ఉన్న వైఎస్ విగ్రహం వరకు అభివృద్ధి పనులను చేపట్టిన నేపథ్యంలో సీసీరోడ్ల నిర్మాణం కారణంగా దారిమళ్లిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు శేఖర్‌రెడ్డి తెలిపారు. రాజారెడ్డి జూనియర్ కళాశాల మీదుగా వాహనాలను మళ్లించడం జరిగిందని ప్రజలు, వాహనదారులు సహకరించాలని ఆయన కోరారు.

చిన్నారులను అన్నివిధాలా అదుకుంటాం



చిన్నారులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పట్టణంలోని నడివూరులో వినాయక నిమజ్జనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించి వారిని అని విధాలుగా అదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరులో చికిత్స పొందుతున్న చిన్నారులను ఆయన పరామర్శించారు. చిన్నారులు పూర్తిగా కోలునేంత వరకు వైద్య ఖర్చులను ఉత్సవ కమిటీ నిర్వాహకులు భరిస్తారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగాకృష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు కలెక్టర్ రాక

చక్రాయపేట : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయరామరాజు బుధవారం చక్రాయపేటకు వస్తున్నట్లు ఎంపీడీవో శివారెడ్డి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐలో జగనన్నకు చెబుతాం కార్యక్రమం ఉంటుందని మండలంలోని ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి అర్జీల రూపంలో తీసుకు వెళ్లాలని ఆయన తెలిపారు.

అనాథలకు అన్నదానం

ముద్దనూరు : ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి వర్థంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కోడిగాండ్లపల్లె వద్ద యేసు కరుణాలయ అనాథ ఆశ్రమంలో అనాథలకు మహేశ్వరరెడ్డి అన్నదానం నిర్వహించారు. పేదలకు వైద్య సేవలు అందించిన ఈసీ గంగిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు.

నేడు దిగువపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష

వల్లూరు : మండలంలోని దిగువపల్లెలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో జుబేద ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయంలో జరిగే ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించి వైద్య సేవలను అందిస్తారన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

బాల్య వివాహాల నివారణకు సహకరించాలి



మాట్లాడుతున్న కమిషనర్ పి.జగన్నాథ్

ఎర్రగుంట్ల : పట్టణంలో బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ ఛాంబర్‌లో బాల్య వివాహాలపై హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలతో సమీక్ష నిర్వహించారు. బాల్య వివాహాలు నిరోధక చట్టం ప్రకారం వివాహాలు నిర్వహించినా, ప్రోత్సహించినా వివాహాలకు హాజరైనా చట్టప్రకారం శిక్షార్హులని తెలిపారు. వివాహాలను నిర్వహించేటప్పుడు వధువరులు వయస్సును గమనించి డిక్లరేషన్ తీసుకోవాలన్నారు. సీడీపీఓ ముంతాజ్‌బేగం మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల చాలా అనార్థాలు జరుగుతాయని సూచించారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యవసర సరుకులు అందిస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల : పట్టణంలోని ప్రకాశ్‌నగర్ కాలనీలో ఇటీవల కురిసిన వర్షానికి కాలనీకి చెందిన కిట్టయ్య చవుడు మిద్దె కూలిపోయింది. మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ చంద్రకళ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రా డెవిడ్ నిత్యావసర వస్తువులను బాధితుడికి మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు డి సూర్యనారాయణరెడ్డితో కలసి అందజేశారు.